ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
సోమవారం | 22 జూన్, 2026 | పేజీలు :06

## హమాలీల ఆందోళనకు సిపిఐ మద్దతు



# మానేరులో ఇసుక మాఫియా జోరు

## ప్రమాదంలో జాతీయ రహదారి వంతెన పనులు!



### పిల్లర్ల వద్దే యథేచ్ఛగా ఇసుక దోపిడీ

### పట్టించుకోని మైనింగ్, రెవెన్యూ, పోలీస్ అధికారులు

### పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి ఇరు జిల్లాల ప్రజల తీవ్ర ఆగ్రహం



**ప్రజాపక్షం/ముత్తారం:** పెద్దపల్లి జిల్లా, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల సరిహద్దు గ్రామాలైన ఓడేడ్, కాల్వ పల్లి పరిధిలోని మానేరు వాగులో ఇసుక అక్రమ రవాణాకు అడ్డు అదుపు లేకుండా పోతోంది.ఒకవైపు ఓడేడు గరిమిళ్ళ పల్లి మానేరు వంతెన,మరోవైపు కొత్తగా చేపట్టిన నేషనల్ హైవే హైలెవెల్ వంతెన నిర్మాణ పనుల ముసుగులో ఇసుక అసురులు బహిరంగ దోపిడీకి తెరలేపారు.ఈ అక్రమ తవ్వ కాలు భవిష్యత్తులో వంతెనల మనుగడకే ముప్పు తెచ్చేలా ఉన్నా,అధికార యంత్రాంగం కళ్ళుండి చూడలేని గ్రుడ్డివా రిలా వ్యవహరిస్తుండడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**నిబంధనలు మట్టిపాలు:** పిల్లర్ల వద్దే తవ్వకాలు! వంతెన నిర్మాణంలో అత్యంత కీలకమైన పిల్లర్ల పునాదుల ప్రదేశం లోనే ఇసుక మాఫియా చేరి యథేచ్ఛగా తవ్వకాలు జరుపు తోంది.వందలాది ట్రాక్టర్లతో పగలు,రాత్రి తేడా లేకుండా ఇసుకను నింపుకొని అక్రమంగా తరలిస్తున్నారు. నిబంధ నల ప్రకారం వంతెనల పరిసరాల్లో ఎలాంటి తవ్వకాలు జరపకూడదనే నియమాన్ని ఇసుక వ్యాపారులు పూర్తిగా మట్టిపాలు చేశారు. పునాదుల వద్ద భారీగా ఇసుకను తవ్వే స్తుండడం వల్ల పిల్లర్ల పట్టు కోల్పోయి,భవిష్యత్తులో వర దలు వస్తే వంతెనలు కుప్పకూలే ప్రమాదం స్పష్టంగా కనిపి స్తోంది. కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మిస్తున్న ఈ జాతీయ రహదారి వంతెన భద్రతను అక్రమార్కుల లాభాల కోసం ఫణంగా పెడుతున్నారు.

**కన్నెత్తి చూడని అధికారులు.. పరోక్ష సహకారం..?** కళ్ల ముందే ఇంత పెద్ద ఎత్తున పగటి దొంగతనం జరుగు తున్నా మైనింగ్, రెవెన్యూ,పోలీస్ అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. కోట్ల ప్రజాధనం బుడిదలో పోసిన పన్నీరు అవుతున్నా అధికారుల ఈ ఉదాసీనత చూస్తుంటే, అక్రమార్కులకు అధికారుల పరోక్ష సహకారం ఉందనే విమర్శలకు బలం చేకూరుస్తోంది.రక్షణ కల్పించా ల్సిన యంత్రాంగమే నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వెనుక ఉన్న మతలబు ఏంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

**ఇరు జిల్లాల ప్రజల హెచ్చరిక:** ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు నిద్ర మత్తు వీడి, తక్షణమే క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇటు మానేరు వంతెన,అటు నేషనల్ హైవే బ్రిడ్జి పనుల వద్ద జరుగుతున్న ఇసుక అక్రమ తవ్వకాలను పూర్తిగా అడ్డుకోకపోతే,పెద్ద పల్లి, జయశంకర్ భూపాలపల్లి ఇరు జిల్లాల ప్రజలను ఏకం చేసి భారీ ఎత్తున ప్రజా ఆందోళనలు చేపడుతామని, అధికారుల నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా తిరగబడతామని ప్రజలు హెచ్చరిస్తున్నారు.

## అంతర్గత శక్తిని మేల్కొలిపే

# అమూల్య సాధనం యోగా



### ఎస్పి మహేష్ బి.గితే



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** అంత ర్గత శక్తిని మేల్కొల్పి మానవ చైత న్యాన్ని ఉన్నతస్థాయికి తీసుకెళ్లే అమూల్య సాధనం యోగా అని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో ఘనంగా నిర్వహించిన యోగా దినోత్సవ వేడుకలలో జిల్లా ఎస్పీ పాల్గొని పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ యోగా అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాదని, శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని పెంపొందించే సమగ్ర జీవన విధానమని అన్నారు. భారతీయతత్వం ప్రతిపాది స్తున్న సార్వత్రిక విలువల్లాగే యోగా కూడా విశ్వవ్యాప్త భావనను, ప్రాపంచిక ధృక్పథాన్ని బోధిస్తుందన్నారు. వివిధ దేశాల్లోనీ ప్రజలు యోగాలోని శక్తిని, ప్రాముఖ్యతను రోగనిరోధక సామ ర్థ్యాన్ని గుర్తించి యోగాను వినియోగం లోకి తీసుకొచ్చాయని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా నిత్యం బిజీ బిజీగా ఉండే అధికారులు, సిబ్బంది నిత్యం యోగా సాధనతో తమ ఆరో గ్యంపై పట్టుసాధించలన్నారు. అధికా రులు, సిబ్బంది నిత్యం విధినిర్వహణలో ఉండటం వలన తమ ఆరోగ్యం పట్టించు కోకపోవడంతో ఎన్నో రకాల అనారోగ్యా లకు గురవుతున్నారని అధికారులు, సిబ్బంది ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు సమర్థవంతంగా సేవాలందించగలమ న్నారు. నిత్య జీవితంలో యోగను భాగం చేసుకోవడం ద్వారా ఒత్తిడి తగ్గి, ఏకాగ్రత పెరిగి, ఆరోగ్యవంతమైన జీవనాన్ని గడప వచ్చని తెలిపారు. అనంతరం యోగా గురువును వారి శిష్యులను జిల్లా ఎస్పీ అభినందించి మెమోంటోస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ లు నాగేంద్రచారి, వెంకటేశ్వర్లు, సి.ఐ లు శ్రీనివాస్, నాగేశ్వరరావు, మొగిలి, నటేష్, మధుకర్, ఆర్.ఐ లు మధుకర్, సురేష్, రమేష్,ఎస్.ఐ లు కిరణ్ కుమార్, ఉపేందర్ ఛారరి, రంజిత్, ఆర్.ఎస్.ఐ లు రాజు, శ్రావణ్ యాదవ్,శ్రీనివాస్, సాయి కిరణ్, పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## చీకటిలో ఉన్న వారి జీవితాల్లో వెలుగులు నింపడమే

# నిజమైన మానవతావాదం

### టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు

**ప్రజాపక్షం/ముత్తారం :** చీకటిలో ఉన్న వారి జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన మానవతావాదమని, అంత కన్నా గొప్ప కార్యం మరొకటి లేదని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు అన్నారు. ఆదివారం ముత్తార్మం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో ఏశ్రీ పాద ట్రస్ట్ ఆధ్వర్యంలో, పుష్పగిరి కంటి ఆసుపత్రి సహకా రంతో ఒక బృహత్తర సామాజిక బాధ్యత కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ ఉచిత కంటి ఆసు పత్రి శిబిరంలో ఇప్పటికే వందలాదిమంది ఉచితంగా కంటి ఆపరేషన్, కంటి వైద్య వైద్య పరీక్షలు చేయించుకున్నప్ప టికీ మరో మారు కూడా కంటి వైద్య పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేయడం జరుగు తుందన్నారు.కంటి సమస్యలతో బాధపడుతున్న మందిని గుర్తించి,వారికి ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు (ఆపరే షన్లు) చేయించడం జరిగిందన్నారు.అలాగే చూపు మంద గించిన బాధితులకు ఉచితంగా కళ్లద్దాలను పంపిణీ చేశామ న్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యుడు అమరేందర్ రావు, పుష్పగిరి కంటి ఆసుపత్రి ఇన్చార్జ్ మహేందర్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ,ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కోల విజయ్ గౌడ్, బుచ్చంరావు,గాదం శ్రీనివాస్,వాజిద్ పాషా తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొ న్నారు.



# ఆటోఅడ్డా డ్రైవర్‌కు హరీష్ రెడ్డి అన్న ఆర్ధిక చేయూత



**ప్రజాపక్షం/పెద్దపల్లి:** రామగుండం ప్రాంతంలోని పొట్యాల గ్రామ ఆటో అడ్డాకు చెందిన ఆటో డ్రైవర్ జీడికంటి చిరంజీవి ఇటీవల జరిగిన ఘోర ఆటో ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రమాదం కారణంగా జీవనోపాధిని కోల్పోయిన ఆయన వైద్య చికిత్స కోసం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో, బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డిని సంప్రదించారు. చిరంజీవి పరిస్థితిని తెలుసుకున్న వ్యాల్ల హరీష్ రెడ్డి వెంటనే స్పందించి, వైద్య ఖర్చుల నిమిత్తం తక్షణ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి అండగా ఉంటామని, అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.హరీష్ రెడ్డి చూపిన మానవతా దృక్పథానికి స్థానిక ప్రజలు, ఆటో కార్మికులు మరియు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.కష్టకాలంలో ఆదుకోవడం ద్వారా ఆయన మరోసారి తన సేవాభావాన్ని చాటుకున్నారని వారు పేర్కొన్నారు.

## ఐవివైలో ఘనంగా యోగా, ఫాదర్స్ డే వేడుకలు



**ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్ :** కరీంనగర్ సీతారాంపూర్ లోని ఐవీవై విద్యా సంస్థల, సిద్ధార్థ విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఈషా ఫౌండేషన్ సహకారంతో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం, ఫాదర్స్ డే వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల వ్యవస్థాపకులు పసుల మహేశ్, కో చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి, డైరెక్టర్లు పసుల జయశ్రీ, స్వప్న, ప్రిన్సిపల్ లలిత, ఈషా ఫౌండేశన్ గురువులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈషా ఫౌండేషన్ గురుకులానికి చెందిన హాఠ యోగ శిక్షకులు పృథ్వి, ప్రణవి ఓంకారంతో ప్రారంభించి పలు రకాల యోగాసనాలు చేయించి వాటి వల్ల కలిగే శారీరక, మానసిక ప్రయోజనాలను వివరించారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని యోగసనాలు వేశారు. ఈసందర్భంగా ఐవీవై విద్యా సంస్థల వ్యవస్థాపకులు కో చైర్మన్ మాట్లాడుతూ నేటి వేగవంతమైన ప్రపంచంలో పిల్లలకు మార్కులతో పాటు మానసిక ప్రశాంతత కూడా చాలా అవసరమని పేర్కొన్నారు. ఆరోగ్యవంతమైన విద్యార్థులే రేపటి శక్తివంతమైన భారత దేశానికి పునాదులని అన్నారు. రెండు కార్యక్రమాలు ఒకే వేదికపై జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులకు ఫాదర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## కేశవపట్నంలో యోగా దినోత్సం

**ప్రజాపక్షం/శంకరపట్నం:** మండల కేంద్రంలో ఆదివారం యోగా దినోత్సం పురస్కరించుకొని కేశవపట్నం జడ్పీ హైస్కూల్ యోగ గురువు గొపు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో యోగ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా యోగ గురువు మాట్లాడుతూ యోగ సతాంజలి గురువుచే ప్రారంభమై భారత ప్రదాని నరేంద్ర మోడి చొరవతో ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిందన్నారు.యోగాను ప్రతి ఒక్కరు జీవితంలో బాగం చేసుకోవాలని తద్వారా అనేకమైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు, మాజీ ఎంపిటిసి ఎనుగుల అనిల్, కేశవపట్నం ఉపసర్పంచ్ ఆకుబత్తిని విజయ్ కుమార్,సీనియర్ క్రీడాకారులు వంగోజు సంపత్,బిజెపి నాయకులు కొయ్యడ అశోక్, దాసరపు నరేందర్, రాసమల్ల శ్రీనివాస్, సాయిప్రకాష్, సారయ్య, శ్రీనివాస్, నరసయ్య, కుమార్, శ్రీకాంత్, పాల్గోన్నారు.

## పద్మశాలి సేవా, యువజన సంఘం ఏకగ్రీవ ఎన్నిక



**ప్రజాపక్షం/రామడుగు :** మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామంలో పద్మశాలి సేవా సంఘం యువజన సంఘం ఎన్నికలు ఆదివారం సంఘం ఆవరణలో జరిగాయి. ఈ ఎన్నికలను ఎన్నికల అధికారిగా జిల్లా పద్మశాలి నాయకులు లయన్స్ క్లబ్ గవర్నర్ మోర భద్రేశం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఎన్నికలలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులుగా కొలిపాక మల్లయ్య, ఉపాధ్యక్షులుగా కొలిపాక మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా కొలిపాక కమలాకర్, కార్యనిర్వహక కార్యదర్శిగా రాంపల్లి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా మచ్చ గంగయ్య, కోశాధికారిగా సిరిపురం మల్లేశం, కార్యవర్గ సభ్యులుగా నల్ల శ్రీనివాస్, కొలిపాక నాగరాజ్ కొలిపాక లక్ష్మణ్, అలువాల శంకర్ లు ఎన్నికయ్యారు. పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులుగా అలువాల విష్ణు, ఉపాధ్యక్షులుగా కొలిపాక శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా రుద్ర నాగరాజ్, కార్యనిర్వహక కార్యదర్శిగా మామిడాల నాగరాజ్, సంయుక్త కార్యదర్శిగా అలువాల గంగాధర్, కోశాధికారిగా కొలిపాక ప్రవీణ్, కార్యవర్గ సభ్యులుగా కొలిపాక కమలాకర్, ఎలిగేటి మహేశ్, గోనే రమేశ్ ఎలిగేటి మహేశ్, ఎన్నం రామాంజనేయులను ఎన్నుకున్నారు. సలహాదారులుగా సిరిపురం సత్యానారాయణ, మచ్చ లచ్చయ్య, అలువాల సత్యనారాయణ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో యోగా సాధన



**ప్రజాపక్షం/జమ్మికుంట :** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం బిజేపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో యోగా గురువు దాసరి రవీందర్ యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొలకాని రాజు, ఆకుల రాజేందర్, శీలం శ్రీనివాస్ మాట్లాడుతూ వేల సంవత్సరాల ముందే యోగులు, రుషులు యోగా ద్వారా శారీరక పుష్టి, మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని నిరూపించారని అన్నారు. కానీ బ్రిటీష్, విదేశీ పరిపాలనలో దేశ సంస్కృతి, సంప్రదాయాలను ధ్వంసం చేశారని అన్నారు. ప్రధానిగా నరేంద్ర మోడీ అధికారంలోకి రాగానే మన దేశంతోపాటు ప్రపంచ దేశాలు కూడా ఆరోగ్యంగా ఉండాలంటే యోగాను దినచర్యలో భాగంగా పాటించాలని మోడీ ప్రపంచ దేశాల్లో యోగా ప్రాముఖ్యతను తెలిపిన గొప్ప వ్యక్తని కొనియాడారు. ప్రపంచ దేశాలన్నీ ఈరోజుని యోగా దినోత్సవంగా పాటిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేశ్ ఠాకూర్, కైలాసకోటి గణేశ్, ఆకుల తిరుపతి , కొండ్లె నగేశ్ , రాకేశ్ ఠాకూర్, రమారెడ్డి, గంగాభవాని, పల్లపు రవి, నసీరుద్దీన్ బల్సుకూరి రాజేశ్, అప్పాల రవీందర్ యాంసాని సమ్మయ్య, గండికోట సమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

## పేద రైతుల భూములను లాక్కుంటే ఊరుకునేది లేదు



**ప్రజాపక్షం/ముత్తారం :** దడియాపూర్ లోగత 40 సంవత్సరాలుగా దర్యపూర్ ఉమ్మడి గ్రామ రైతులు సాగు చేసుకుంటున్న అసైన్డ్ భూములను ప్రభుత్వం ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా, కనీసం కారణం కూడా తెలపకుండా బలవంతంగా లాక్కోవాలని చూడటం అత్యంత దుర్మార్గమని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ.దశాబ్దాలుగా పేద ప్రజలు నమ్ముకున్న ఈ భూములకు గత ప్రభుత్వాల హయాంలోనే ప్రభుత్వ పథకాల కింద కరెంట్ పోల్స్,బావుల మంజూరు వంటివి జరిగాయని,నాటి నుండి నేటి వరకు వారు కష్టపడి పంటలు పండిస్తూ జీవనం సాగిస్తున్నారని గుర్తుచేశారు.

రత్నాపూర్‌లో ఒక న్యాయం.. దడ్యాపూర్‌లో ఒక న్యాయమా..? గతంలో రత్నాపూర్‌లో ఒక ఫ్యాక్టరీ నిర్మాణం కోసం సేకరించిన అసైన్డ్ భూములకు ప్రభుత్వం చట్టబద్ధంగా నష్టపరిహారం చెల్లించింది.అక్కడ రైతులకు న్యాయం చేసిన ప్రభుత్వం, ఇక్కడ దడ్యాపూర్ పరిధిలో మాత్రం ఎలాంటి పరిహారం ఇవ్వకుండా, అసలు అక్కడ ఏం నిర్మిస్తున్నారో.. దానివల్ల ప్రజలకు వచ్చే లాభం ఏంటో చెప్పకుండా దౌర్జన్యంగా వ్యవహరించడం వెనుక ఉన్న ఆంతర్యం ఏంటి?" అని ప్రశ్నించారు. అధికారుల చుట్టూ రైతులను తిప్పుతూ అన్యాయం చేయాలని చూస్తే సహించేది లేదన్నారు.రైతులకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం చెల్లించి, అక్కడ ఏం నిర్మిస్తున్నారో స్పష్టత ఇచ్చిన తర్వాతే తదుపరి చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. నిరుపేద రైతుల పొట్టగొట్టి, ప్రైవేటు ఆస్తులను కూడబెట్టేలా ఉన్న మంత్రి చర్యలను తాము అడ్డుకుంటామని స్పష్టం చేశారు.ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలకు నిరసనగా బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో త్వరలోనే ఎంఆర్ఓ ఆఫీస్ ముందు రిలే నిరాహార దీక్షలకు కూర్చుంటామని, బాధితులకు న్యాయం జరిగే వరకు రైతుల పక్షాన బీఆర్ఎస్ పోరాడుతుందని కిషన్ రెడ్డి హెచ్చరించారు.

## మృతుడి పిల్లల విద్యాభ్యాసం కోసం చేయూత



**ప్రజాపక్షం/జమ్మికుంట :** జమ్మికుంట పద్మశాలి వీధికి చెందిన ఆడెపు లక్ష్మణ్ ఇటీవలే మృతి చెందగా మృతుడి పిల్లల ఉన్నత అభ్యాసం కోసం స్థానిక వేద పండితులు డింగరి హరికృష్ణమాచార్యులు, స్థానిక వ్యాపారి గర్రెపల్లి అరుణ్ మార్కొండేయ గ్రూప్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో విద్యా సహాయ నిధిని సేకరించారు. దాతలు 1 లక్షా 36 వేల విరాళాలను అందజేయగా ఆదివారం మృతుని భార్య కావ్య, కుమారుడు కార్తిక్, కూతురు సాహితికి అందజేశారు. సాహితి బిటెక్ రెండవ సంవత్సరం, కుమారుడు 9వ తరగతి చదువుతున్నారు. గుమాస్తాగా పని చేస్తున్న లక్ష్మణ్ మృతితో పేద కుటుంబానికి సహాయం చేసేందుకు చేయూతనివ్వడంతో కూతురు పేరిట 1 లక్ష ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి మిగతావి నగదును అందజేశారు. దాతలు డింగిరి హరికృష్ణ ఆచార్యులు, గర్రెపల్లి అరుణ్, కేదారేశ్వర్, బచ్చు వీరులింగం, గుడిపాటి వీరారెడ్డి, అరుకాల వీరేశలింగం, విఠల్‌దాస్, శ్యాంసుందర్, జి.బలరాం, బొద్దుల రవీందర్ తదితరులు చేయూతనిచ్చినవారిలో ఉన్నారు.

## ఎలగందల్ ఖిలాలో యోగాసనాలు వేసిన పోస్టల్ సిబ్బంది

**ప్రజాపక్షం/కొత్తపల్లి:** యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ఎలగందుల ఖిలాలో పోస్టల్ సిబ్బంది యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అధికారుల నుంచి సిబ్బంది వరకు పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ సౌత్ సబ్ డివిజనల్ పోస్టల్ ఇన్స్‌పెక్టర్ చంద్రమోహన్ ఎలగందుల ఎస్పీఎం ఎం.స్వామి, ముకరంపుర సతీష్ , యోగా శిక్షకుడు డి. మల్లేశంతోపాటు 20 మంది పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫాదర్స్‌డే సందర్భంగా ఉచిత థైరాయిడ్ క్యాంపులు



**ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్ :** ఫాదర్స్ డే సందర్భంగా ఆదివారం నగరంలోని వాసుదేవ ఆసుపత్రిలో డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ , అలయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ 137ఏ ఆధ్వర్యంలో ఉచిత థైరాయిడ్ హార్మోన్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డా.ఎలగందుల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రతి మూడు నెలలకోకసారి ఉచిత స్క్రీనింగ్ క్యాంపులు నిర్వహిస్తామని తెలిపారు. ఈ క్యాంపులో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ మూడు నెలలపాటు ఉచిత వైద్య సంప్రదింపులు అందించబడుతాయని అవసరమైన ఇతర పరీక్షలను ప్రత్యేక రాయితీ ధరలతో నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు సునీల్ రాజ్ అశోక్, సాయి మేఘన, తేజ, సాయి ప్రీతమ్ , వాసుదేవ ఆసుపత్రి సిబ్బంది, అలయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కొంజర్ల మహేశ్ కోల అన్నారెడ్డి, పుల్లల శ్యామ్, వీడీజీ 1 ప్రసాద్, సాగర్ ఇతర అలయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఇప్పలపల్లిలో ఉచిత వైద్య శిబిరం

**ప్రజాపక్షం/శంకరపట్నం:** మండల పరిధిలోని ఇప్పలపల్లి గ్రామంలో ఏఏ ఫౌండేషన్ వెల్ఫేర్ చారి ట్రబుల్ ట్రస్ట్ డాక్టర్ ఎండి వాజియోద్దీన్ ఆద్వర్యంలో ఆదివారం గ్రామపంచాయతీ ఆవరణంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ సదర్భంగా స్థానిక సర్పంచ్ బోలెడ్ల కమల హాజరై ప్రారంబించారు.ఆనంతరం వైద్యులు గ్రామస్థులకు బిపి,షుగర్ తదిత వైద్య పరిక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలను అందించాలని ఉద్దేశంతో యోగ డే సందర్భంగా ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు,వైద్యులు మహమ్మద్ ఉత్సద్,గ్రామస్తులు తదితరులు పాల్గోన్నారు.

# జమ్మలంలో దొంగతనం..

## 3తులాల బంగారం, 40తులాల వెండి అపహరణ



**ప్రజాపక్షం/ఎడపల్లి:** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల పరిధిలోని జమ్లం గ్రామంలో ఆదివారం దొంగతనం వెలుగుచూసింది. తాళం వేసిన ఉన్న ఒక ఇంట్లోకి చొరబడిన గుర్తు తెలియని దొంగలు మూడు తులాల బంగారం, 40తులాల వెండి ఆభరణాలను దోచుకెళ్లారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జమ్లం గ్రామానికి చెందిన కుమ్మరి నర్సయ్య వారం రోజుల క్రితం తన కుటుంబంతో కలిసి బంధువుల ఇంట జరిగిన గృహ ప్రవేశ వేడుకకు వెళ్లారు. ఈ క్రమంలో ఆదివారం నాడు నర్సయ్య ఇంటి తలుపుల తాళాలు పగిలి ఉండటాన్ని గమనించిన పక్కింటి వారు ఫోన్ ద్వారా అతనికి సమాచారం అందించారు. వెంటనే గ్రామానికి చేరుకున్న నరసయ్య ఉలిక్కిపడ్డారు. ఇంట్లోకి వెళ్లి చూడగా అగంతకులు తలుపు తాళాలు పగుల గొట్టి బీరువా లాకర్‌ను తెరిచి అందులోని సొత్తును అపహరించినట్లు గుర్తించారు. దొంగలించబడిన సొమ్ములో మూడు తులాల బంగారం, 40తులాల వెండి ఆభరణాలు ఉన్నట్లు బాధితుడు ఎడపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎడపల్లి ఎస్సై రమ తెలిపారు. నిందితులను త్వరలోనే పట్టుకుంటామని ఆమె పేర్కొన్నారు.

# నీట్ పరీక్షా కేంద్రాల్లో అదనపు ఎస్‌పి పరిశీలన

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** నీట్2026 పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పి నరేష్ కుమార్ ఆదివారం జిల్లాలోని పరీక్ష కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు, సిసి కెమెరాల పనితీరు, అభ్యర్థుల ప్రవేశ విధానం, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు, అత్యవసర సేవల అందుబాటు తదితర అంశాలను పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. పరీక్షలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా సజావుగా నిర్వహించేందుకు పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అభ్యర్థులు పరీక్షా నిబంధనలను పాటిస్తూ సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. జిల్లా పోలీసు శాఖ తరఫున పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని విధాలుగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

# నీట్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన సిపి

**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** నీట్ పరీక్ష నిర్వహిస్తున్న ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల పరీక్ష కేంద్రాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదివారం సందర్శించారు.కేంద్రం వద్ద పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లను సిపిపరిశీలించడంతో పాటు, పరీక్షకు హాజరైన అభ్యర్థుల వివరాలను సిపి స్థానిక హన్మకొండ ఎసిపి నర్సింహరావు అడిగి తెలుసుకోవడంతో పాటు, పరీక్ష అనంతరం పరీక్ష పత్రాలను తరలించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిపి పలు సూచనలు చేశారు.

# గంగా జలంతో గ్రామ దేవతలకు అభిషేకం



**ప్రజాపక్షం / దిలావర్‌పూర్ :** మండల కేంద్రంలో ఆదివారం రోజున నల్ల మేకల పండగను ఘనంగా నిర్వహించారు. గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు భాజా భజంత్రీలతో సాంప్రదాయ నృత్యాలతో, శిసత్తులు, పూనకాలతో గోదావరికి నదీకి వెళ్ళి గంగా మాతకు పూజలు నిర్వహిచి గంగా జలాలాన్ని గ్రామాన్కి తీసుకువచ్చారు. అనంతరం గ్రామ దేవతలకు వర్షాలు సమృద్ధిగా కురవాలని పాడిపండటలు, పశువులకు ఏలాంటి రోగాలు, చీడపీడలు రాకుండా పంటలు సమృద్ధిగా పండాలని గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని గంగాజలంతో అభిషేకం నిర్వహంచారు. గ్రామ దేవతలను శాంతిప చేయడానికి గ్రామంలోని ప్రజలు కుల సంఘాలు నల్ల మేకల పండగ సందర్భంగా గ్రామ దేవతలకు మేకలను బలి ఇచ్చి పండగను నిర్వహించారు.

## వర్షాలు కురవాలని గ్రామ దేవతకు పూజలు

గ్రామ ప్రజలు ప్రతీ సంవత్సరం సమృద్ధిగా వర్షాలు కురవాలని గ్రామ దేవతలకు జలాభిషేకం చేసి నల్ల మేకలను బలి ఇవ్వడం సాంప్రదాయంగా మారింది. ఈ సంవత్సరం వర్షాకాలం ప్రారంభమై రోజులు గడుస్తున్నా వర్షాలు కురవకపోవడంతో రైతులు పెట్టిన పంటలు మొలకెత్తక ఎడిపోయే దశలో చేరాయి. ప్రతీ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురిసినట్లు సమృద్ధిగా వర్షాలు కురవాలని పంటలు మంచిగా పండాలని గ్రామ దేవతలకు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీడిసి సభ్యులు కోంంద్ర బక్కన్న, సరన్పంచ్ పల్లె అక్షరా అనీల్ , వార్డు సభ్యులు, బీజేపీ నాయకులు సామ రాజేశ్వర్ రెడ్డి, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మున్నూరుకాపు నిత్యాన్నదాన సత్రం స్థలం కోసం విరాళాలు



**ప్రజాపక్షం / ముథోల్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం చదువుల తల్లి బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ మాతా మందిరానికి అతి దగ్గరలో మున్నూరుకాపు సంత్రం కొరకు స్థలం అందరి సమ్మతంతో అందరి సమక్షంలోకొనుగోలు చేసిన విషయం మున్నూరెకాపు కుల సోదరులు అందరికి తెలిసిందే, అట్టి స్థలం కొనుగోలు కొరకు మన కుల సోదరులు మున్నూరుకాపు సోదరులు వివిద ప్రాంతాల నుండి వ్యక్తిగతంగా మరియు సంఘాల ద్వారా విరాళాలు ఇవ్వడం జరగుతున్నది. శ్రీ జ్ఞాన సరస్వతీ అఖిల భారత మున్నూరుకాపు నిత్యాన్నదాన సత్రం చారిటబుల్ ట్రస్ట్ పేరున రిస్ట్రేషన్ కూడా చేయించడం జరిగిందని వారు తెలిపారు. ఇట్టి సత్రం స్థలం కొరకు ఆదివారం నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని ఆలూరు గ్రామ మున్నూరుకాపు సంఘం ద్వారా 51000 యాభై ఒక్క వేయిల రూపాయలు ఇవ్వడం జరిగింది. ఆలూరు సంఘం పెద్దలు మాట్లాడుతూ, ఇప్పుడు ఇచ్చిన డబ్లుతో పాటు ఇంకా ముందు ముదు బాసర మున్నూరుకాపు సత్రానికి మావంతు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. సంఘ బలోపేతానికి ప్రతీ ఒక్కరు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఇట్టి వారళంను ముథోల్ నియోజకవర్గం మున్నూరెకాపు సంఘం అధయక్షులు రోళ్ళ రమేష్ గారికవారితో పాటు లోకేశ్వరం మండల మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు మంద లింగన్న, కుంటాల మండలం మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు వడ్నం గోవింద్ రాజ్ గారు, తానూర్ మండల మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు గార్గోట్ పోశెట్టి గార్లకు ఇవ్వడం జరిగింది.

# రైతులపై కాంగ్రెస్‌ది ద్రోహపూరిత వైఖరి

## కేంద్రం నిర్ధేశించిన కోటా మేరకే పంటలు కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించడం వ్యవసాయ రంగంపై రైతుల భవిష్యత్తుపై దెబ్బ : బిఆర్ఎస్ పార్టీ



**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** రాష్ట్రాన్ని దేశానికి అన్నపూర్ణగా నిలిపిన రైతాంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా నిరాశపరుస్తోందని నియోజకవర్గ పార్టీ నాయకులు మండిపడ్డారు. వేల్పూర్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ డీసీసీబీ డైరెక్టర్, మెండోరా మండల అధ్యక్షులు శేఖర్‌రెడ్డి, కమ్మర్‌పల్లి మండల అధ్యక్షులు దేవేందర్ మాట్లాడుతూ కేంద్రం నిర్దేశించిన కోటా మేరకే పంటలు కొనుగోలు చేస్తామని, అదనంగా ఒక్క గింజ కూడా కొనబోమని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం 70 లక్షల మంది రైతుల భవిష్యత్తు పైమరణశాసనం రాసినట్టేటని పేర్కొంది. కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం రైతును కేంద్రబిందువుగా చేసుకుని మిషన్ కాకతీయ, కాళేశరం, రైతు బంధు, రైతబీమా 24 గంటల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి తెలంగాణలో వ్యవసాయ విప్లవానికి నాంది పలికిందని గుర్తు చేసింది.రైతుల ప్రయోజనాల కోసం చివరి వరకు పోరాడుతామని స్పష్టం చేసింది. సమావేశంలో నాగధర్‌రెడ్డి, నర్సారెడ్డి, రాజ పూర్ణనందం, చిన్నారెడ్డి, రాములు, అశోక్, ప్రతాప్‌రెడ్డి, రాజేశ్వర్, రాములు, అశోక్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుల్లారా ఖబర్దార్

## పరకాల మున్సిపాలిటీ చైర్మన్ పావుశెట్టి సునీల్

**ప్రజాపక్షం/పరకాల :** బిఆర్ఎస్ నాయకుల్లారా ఖబర్దార్...అతిగా ప్రవర్తిస్తే చూస్తూ ఊరుకునేది లేదని పరకాల మున్సిపాలిటీ చైర్మన్ పావుశెట్టి సునీల్ బిఆర్ఎస్ నాయకులను హెచ్చరించారు. ఆదివారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన స్థానిక కౌన్సిలర్లతో కలిసి మాట్లాడారు. శనివారం పరకాల పట్టణంలో టిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే దిష్టిబొమ్మను దగ్ధం చేయడంపై వారు తీవ్రంగా మండిపడ్డారు. పరకాల పట్టణంతో పాటు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్న ప్రజాత శత్రువైన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిని దిష్టిబొమ్మను దగ్ధం చేయడం ఏమిటని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పాలకుర్తిలో యోగా డే

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండల కేంద్రంలోని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో యోగా దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. పాలకుర్తిలోని ఎంపిడిఒ కార్యాలయం ఆవరణలో మైదానంలో బిజెపి నాయకులు, గ్రామానికి చెందిన యువకులు యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు మారం రవికుమార్, కమ్మగాని శ్రీకాంత్, దుంపల సంపత్, సంతోష్, శ్రీనివాస్, రాపార రవీందర్, ఉపేందర్, పాల్గొన్నారు.

# 26న పద్మశాలీ ఉద్యోగుల రాష్ట్ర సదస్సు



**ప్రజాపక్షం / ఖానాపూర్ :** హైదరాబాదులోని ఎల్బీనగర్‌స్వకుల శాలి సమాజ భవనంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి ఉద్యోగుల సదస్సు ను ఈ నెల 26న నిర్వహించనున్నట్లు నిర్మల్ జిల్లా అధ్యక్షులు పద్మశాలి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు భూర ఉమా శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సదస్సు కొనసాగనుందని, పద్మశాలి ఉద్యోగుల సంఘం ద్వారా చేపడుతున్న కార్యక్రమాలు, సంఘ బలోపేతం గురించి చర్చించడం జరుగుతుందని తెలిపారు. సదస్సుకు నిర్మల్ జిల్లా పద్మశాలి ఉద్యోగులందరూ పాల్గొని సదస్సు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# రాయపూర్ కాండ్లీలో గంగాదేవికి ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం /లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని రాయాపూర్ కాండ్లీ గ్రామంలో, గ్రామ సర్పంచ్ వెంకటేష్, మరియు గ్రామ వీడీసి, గ్రామస్తులు గంగావేవినికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచ్, గ్రామస్తులు మాట్లాడుతూ గోదావరి నదీకి గ్రామస్తులందరూ పాదయాత్రగా భక్తిశ్రద్ధలతో భజనలతో , కీర్తనలతో గోదావరి నదికి వెళ్ళి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. వర్షాలు సమృద్ధిగా పడాలని పాడి పంటలు బాగా పండాలని గంగా దేవీకి పూజలు నిర్వహించడం జరిగిందిదని, అలాగే గ్రామ దేవతలకు అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేయడం జరిగింది.

# యూరియాపై ఎలాంటి ఆందోళన వద్దు : భాస్కర్




**ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి :** మండలంలోని ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు భాస్కర్ పాల్గొని మాట్లాడారు. రైతులు యూరియాపై ఎలాంటి ఆందోళనలు చెందవద్దని, ప్రభుత్వం పారదర్శకంగా యూరియా సరఫరా చేస్తుందన్నారు. కార్యక్రమంలో మురళి, ప్రవీన్, శ్రీనవాస్, దేవేందర్, గణేష్, నరేష్, రవీందర్, భూమేశ్వర్, శైలేందర్, ఆనంద్, రాజేంద్రప్రసాద్, లింగారెడ్డి, గణేష్, షాదుల్లా, శేఖర్, మొఖిమ్ పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ స్ఫూర్తిని.. కొనసాగిస్తాం :చిన్నారెడ్డి

**ప్రజాపక్షం/ఆర్మూర్ :** రాష్ట్ర సాధనే ఊపిరిగా ప్రొఫెసర్ జయశంకర్ జీవితాన్ని గడిపారని గ్రామసర్పంచ్ మనీషా సంజీవ్ అన్నారు. మండలంలోని పల్లె(హరిపూర్)లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురకంటి చిన్నారెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు రంజిత్ హాజరై జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఆయన ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో దాసరి శ్రీకాంత్, సీను సాయగౌడ్, ఎస్ గంగాధర్, రాంసన్, జి.ధర్మయ్య, కె.సుధాకర్, భూమేష్, పాల్గొన్నారు.

## ఘనంగా ఫాదర్స్‌డే వేడుకలు

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** ఇబ్రహీం పట్నం మండలంలోని డబ్బా గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఫాదర్స్ డే వేడుకలను నిర్వహించారు. ముదిరాజ్ సంఘస్తులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఫాదర్స్ డే కార్యక్రమంలో కేక్ కట్ చేసి తల్లిదండ్రులు చేసిన మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం మత్స్య కార్మిక సొసైటీ అధ్యక్షులు నల్వల రాజేశ్వర్, గరిగే ప్రసాద్, పందెన నర్సయ్య లు పదవి విరమణ పొందడంతో సంఘ సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం నూతన కార్యవర్గానికి కూడా సాల్వాతో సన్మానించారు. ఫాదర్స్ డే సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సహ పంక్తి భోజనాలు చేశారు.ఈ కార్యక్రమంలో డబ్బా గ్రామ ఉపసర్పంచ్ రాపల్లి మహేష్, పుప్పాల మహేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పిట్టల వంశీ, వార్డు సభ్యులు బైండ్ల విశాల్,బొజ్జ నరేందర్, బైండ్ల విశాల్, మత్స్య కార్మిక మాజీ అధ్యక్షులు సల్వాల రాజేశ్వర్, బొజ్జ పెద్ద మల్లయ్య,గరిగే నడిపి ఆశన్న, నేమూరి శ్రీనివాస్,బోండ్ల అనిల్, కస్ప గంగారాం,ముదిరాజ్ సంఘ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

## మానసిక ప్రశాంతతకు యోగా ఎంతో అవసరం

**ప్రజాపక్షం /మల్లాపూర్ :** మానసిక ప్రశాంతతకు యోగ ఎంతో అవసరం అని కిసాన్ జిల్లా అధ్యక్షుడు జలపతి రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వ పాఠశాలలో యోగాదే వేడుకలను నిర్వహించారు. ఆరోగ్యవంతమైన జీవితం కోసం ప్రతి ఒక్కరు యోగాను అలవర్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సోమయ్య ఉపసర్పంచ్ సోమారెడ్డి, వార్డు సభ్యులు కొంపల్లి రాకేష్ అరికు ప్పల రాజం,షబ్బీర్, నాయకులు రవీందర్, మహమ్మద్ రఫీ , నర్సారెడ్డి , నారాయణరెడ్డి , తదితరులున్నారు.

## నకిలీ పట్టాదారులపై పీడీ యాక్ట్ పెట్టాలి

దళిత నాయకుడు ఊట్ల శ్రీను డిమాండ్

**ప్రజాపక్షం/ముత్తారం :** ప్రభుత్వాలను మోసం చేస్తూ,నకిలీ పట్టా పాస్ బుక్కులు సృష్టించి, ఫోర్జరీ సంతకాలతో అధికారులను తప్పుదోవ పట్టించిన ఉద్యోగులపై ఎందుకు పీడీ యాక్ట్ కేసులు పెట్టడం లేదని మంథని డివిజన్ దళిత నాయకుడు ఊట్ల శ్రీను డిమాండ్ చేశారు. ఆదివారం ముత్తారం మండలంలోని పోతారం గ్రామంలో వారు నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూఒక సామాన్యుడు ఇదే తప్పు చేస్తే పీడీ యాక్ట్ కేసులు పెట్టి లోపల వేస్తారని, మరి ప్రభుత్వ ఉద్యోగస్తులై ఉండి ఇంతటి అక్రమాలకు పాల్పడితే చర్యలు ఎందుకు శూన్యమని ఆయన ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమాలపై కలెక్టర్ నుండి ఆర్డీవోకు, ఆర్డీవో నుండి ఎమ్మార్వోకి ఫిర్యాదులు వచ్చినా గత మూడు సంవత్సరాల నుండి 48 మంది పేద రైతులు తమ తాతల కాలం నాటి నుండి సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వడం లేదు.ఇంత పెద్ద భూకుంభకోణాన్ని ప్రభుత్వ అధికారులు ఊట్ల శ్రీను తీవ్రంగా హెచ్చరించారు.

# యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకోవాలి

అంతర్జాతీయ యోగా దినోత్సవంలో జూనియర్ సివిల్ జడ్జి వినుకొండ మాధవి పిలుపు



**ప్రజాపక్షం /మెట్‌పల్లి :** ప్రతిరోజూ యోగ సాధన చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని మెట్‌పల్లి జూనియర్ సివిల్ జడ్జి వినుకొండ మాధవి అన్నారు. అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు.యోగ అనేది ఒకరోజు నిర్వహించే కార్యక్రమం మాత్రమే కాదని, ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో భాగంగా అలవాటు చేసుకోవాల్సిన ఆరోగ్య సాధనమని పేర్కొన్నారు. యోగ ద్వారా శారీరక ధృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత కూడా పెరుగుతాయని తెలిపారు.ఈ సందర్భంగా యోగ గురువు డా. గుండేటి రాజ రత్నాకర్ పలు యోగాసనాలు చేయించి, వాటి వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. న్యాయవాదులకు ఉచితంగా యోగ శిక్షణ అందించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని చెప్పారు.అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏలేటి రామ్‌రెడ్డి యోగ గురువు రాజ రత్నాకర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు,కోర్టు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని యోగాసనాలు నిర్వహించారు.

# వర్షాకాలానికి ముందస్తు పారిశుధ్య చర్యలు

మెట్‌పల్లి మున్సిపల్ కమిషనర్ డి. శ్రీనివాస్ గౌడ్



**ప్రజాపక్షం /మెట్‌పల్లి :** వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని మెట్‌పల్లి పట్టణంలో చేపడుతున్న పారిశుధ్య పనులను మున్సిపల్ కమిషనర్ డి. శ్రీనివాస్ గౌడ్ సోమవారం పరిశీలించారు. పట్టణంలోని ప్రధాన మురికి కాలువలు, పెద్ద నాళాలను గుర్తించి జేసీబీ సహాయంతో చెత్తాచెదారాన్ని తొలగిస్తున్నట్లు ఆయన తెలిపారు.వర్షపు నీరు ఎక్కడా నిల్వ కాకుండా చర్యలు తీసుకుంటున్నామని, సీజనల్ వ్యాధుల నివారణకు టెమోఫాస్, మలాథియన్ స్ప్రేలు నిర్వహించడంతో పాటు ప్రతి వార్డులో ఫాగింగ్ చేపడుతున్నామని చెప్పారు. మురికి కాలువలపై బ్లీచింగ్ పౌడర్ చల్లడం ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టే చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు మున్సిపాలిటీ కృషి చేస్తోందని, ప్రజలు కూడా సహకరించి రోడ్లపై చెత్త వేయకుండా మున్సిపల్ వాహనాలకు అందించాలని కమిషనర్ కోరారు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్, ముజీబ్‌తో పాటు పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లికి ఘనంగా బోనాలు

భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించిన గ్రామస్తులు



**ప్రజాపక్షం /ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం తిమ్మాపూర్ గ్రామంలో ఆదివారం పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పించి గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. ప్రతి ఐదేళ్లకోసారి నిర్వహించే ఆనవాయితీ ప్రకారం అమ్మవారిని అర్ధకానికి తీసుకెళ్లి పునఃప్రతిష్ఠ అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో వివిధ కుల సంఘాల సభ్యులు పాల్గొని సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని అమ్మవారిని ప్రార్థించారు. అంతకుముందు గోదావరి నది నుంచి పవిత్ర జలాలను తీసుకువచ్చి అమ్మవారికి అభిషేకం నిర్వహించగా, గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో గొల్లెం ఊరేగింపు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో సర్పంచ్ భాస శ్రావణ్ కుమార్, ఉపసర్పంచ్ ముక్కెర సతీష్, సింగిల్ విండో చైర్మన్ ఏనుగు చిన్న భూమయ్య, మాజీ వైస్ ఎంపీపీ నోముల లక్ష్మి రెడ్డి,మాజీ సర్పంచ్ లోక నరేందర్ రెడ్డి,గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ చిట్యాల భూమారెడ్డి, ప్రధాన కార్యదర్శి బోడ రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని లక్ష్మీ పూర్ గ్రామంలో గ్రామ దేవత పోచమ్మ తల్లికి ఆదివారం ఎదురు బోనాల పండుగ అత్యంత వైభవం నిర్వహించారు.గ్రామంలో ఉదయం నుంచే ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది.మహిళలు సాంప్రదాయ దుస్తులు ధరించి ఉపవాస దీక్షతో ప్రతి ఇంటి నుంచి కొత్త కుండలో బెల్లం పానకం తో వండిన బోనం తయారు చేసుకొని మహిళలు బోనాలను నెత్తిన పెట్టుకొని ఊరేగింపుగా డప్పు చప్పులతో బైండ్ల పూజారుల మధ్య శివసత్తుల పూనకాలతో పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకున్నారు. మహిళలు అమ్మవారి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి ఒడి బియ్యంతో పాటు నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.పోచమ్మ తల్లి దీవెనలతో తమ పిల్ల పాపలతో పాటు ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులకు పంటలు బాగా పండాలని గొడ్డు గోదా సల్లంగా ఉండేలా చూడాలని పోచమ్మ తల్లిని వేడుకున్నారు. గ్రామస్తులంతా పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకున్నారు .కోళ్ళ ,గొర్రెలు బలి ఇచ్చి తమ మొక్కులు చెల్లించుకున్నారు. వర్షాలు బాగా కురిసి ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండేలా చూడాలని మొక్కుకున్నారు .ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాసం రాజశేఖర్,ఉప సర్పంచ్ సంగెం రజిత తిరుపతి,వార్డు సభ్యులు బలిజ పెల్లి తిరుపతి,కొత్తూరి రాజేశం,మానాల మహేందర్,కాసెట్టి తిరుపతి,మున్నూరు కాపు సంఘం సభ్యులు,కుల సంఘాల సభ్యులు గ్రామ పెద్దలు, యువకులు ,మహిళలు ,తదితరులు పాల్గొన్నారు .

## అగ్నివీర్‌లో ఉద్యోగం సాధించిన దిలారి గణేష్‌కు అభినందనల వెల్లువ

**ప్రజాపక్షం /ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన దిలారి గణేష్ అగ్నివీర్‌లో ఉద్యోగం సాధించి గ్రామానికి గర్వకారణంగా నిలిచాడు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, యువకులు,ప్రజాప్రతినిధులు గణేష్‌ను అభినందించి అతని కృషిని ప్రశంసించారు. యువత లక్ష్యసాధనకు గణేష్ ఆదర్శ ంగా నిలుస్తాడని పేర్కొంటూ ఆయనకు తెలిపారు.

## ఘనంగా ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం /ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ప్రపంచ యోగ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పీడీ రాజు ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి వివిధ యోగా ఆసనాలను వేయించారు.అలాగే వాకింగ్ టీం సభ్యులు పలు యోగాసనాలను ప్రదర్శించి యోగా ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ యోగా ద్వారా శారీరక,మానసిక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు జీవనశైలి వ్యాధులను నివారించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు రాజన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వాకింగ్ టీం సభ్యులు నందగిరి రాజేందర్ ప్రసాద్, ఊటూరి ప్రదీప్ కుమార్, దాసరి రాములు, దాసరి లక్ష్మణ్, పోలపల్లి భూమేశ్వర్, చంద్రప్రకాశ్, రమణ, గుండా స్వామి, రవి పంతులు, జిలకరి రాజేందర్, పాల్గొన్నారు.

## నేటి నుంచి శ్రీ వెంకటేశ్వర ఆలయ 7వ వార్షికోత్సవాలు

-24న స్వామివారి కళ్యాణం, 25న మహా పూర్ణాహుతి

**ప్రజాపక్షం /మెట్‌పల్లి :** మెట్‌పల్లి ప్రాంతంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం 7వ వార్షికోత్సవ మహోత్సవాలు సోమవారం నుంచి ఘనంగా ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ భక్తులకు ఆహ్వానం పలికింది.ఈ నెల 22 నుంచి 25వ తేదీ వరకు వివిధ ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.22వ తేదీన సాయంత్రం వార్షికోత్సవ వేడుకలు ప్రారంభం కాగా, 23వ తేదీన ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.24వ తేదీ బుధవారం శ్రీ వెంకటేశ్వర స్వామివారి దివ్య కళ్యాణ మహోత్సవం నిర్వహించడంతో పాటు భక్తులకు భోజన ప్రసాదం అందించనున్నారు. 25వ తేదీ గురువారం మహా పూర్ణాహుతి, అభిషేకం, చక్రస్నానం కార్యక్రమాలు నిర్వహించనుండగా, సాయంత్రం పుష్పాభిషేకం, పవళింపు సేవలు జరగనున్నాయి.ఈ నాలుగు రోజులపాటు జరిగే ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి,స్వామివారి అనుగ్రహానికి పాత్రులు కావాలని ఆలయ నిర్వాహకులు కోరారు.

## ఘనంగా కృష్ణారావు జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం /మల్లాపూర్ :** టీపీసీసీ నాయకులు జువ్వాడి కృష్ణారావు జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు.ఈ సంద ర్భంగా పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఆయన మరిన్ని పుట్టినరోజు వేడుక జరుపుకొని ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మాట్ల సోమయ్య, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జలపతి రెడ్డి, ఎఎంసి వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, ఉపసర్పంచ్ గడ్డం సోమారెడ్డి, నాయకులు రవీందర్, మహమ్మద్ రఫీ, రొండ్ల రాజారెడ్డి, ఆనంద్ గౌడ్ నర్సరెడ్డి మల్లయ్య,రాజేందర్,రమేష్ తదితరులు ఉన్నారు.

**ఇబ్రహీంపట్నంలో**

**ప్రజాపక్షం /ఇబ్రహీంపట్నం :** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు జన్మదిన వేడుకలను ఆదివారం ఇబ్రహీంపట్నం మండలంలో మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం గ్రామ శివారులో మిచ్చమ్మ చారిటబుల్ ట్రస్ట్‌తో పాటు డబ్బా గ్రామంలోని బుడిగ జంగం కాలనీలో చిన్నారులకు పండ్లు పంపిణీ చేశారు. కృష్ణారావు ఆయురారోగ్యాలతో మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని,ప్రజాసేవలో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి,డైరెక్టర్ రాజేశ్వర్,మాజీ సర్పంచ్ లింగంపల్లి గంగాధర్,సీనియర్ నాయకుడు తదితరులు పాల్గొన్నారు.

# యోగాను జీవితంలో భాగం చేసుకోవాలి

అదనపు కలెక్టర్ గడ్డం నగేష్




**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** యోగాను జీవితంలో భాగంగా చేసుకోవాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పిలుపు నిచ్చారు. అంతర్జాతీయ 12వ యోగా దినోత్సవం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గీతా నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం తెలంగాణ ప్రభుత్వం ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో (ఆరోగ్యకర వృద్ధాప్యం కోసం యోగా) అనే అంశంతో నిర్వహించగా, ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ యోగా సాధనతో శారీరక, మానసిక, భావోద్వేగ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. అనంతరం యోగా శిక్షకులు సూర్య నమస్కారాలు, శ్వాస వ్యాయామాలు, విశ్రాంతి సాధన ప్రక్రియలను అభ్యసింపజేశారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ శ్రీధర్ బాబు, డిప్యూటీ డీఎం హెచ్ ఓ ఏంజెలా ఆల్ఫ్రెడ్, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రాందాస్, జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు శారద, ఆయుష్ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగు

ఎస్ ఐ జ్యోతి

**ప్రజాపక్షం /ముస్తాబాద్ :** యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప వరమని, యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని ముస్తాబాద్ ఎస్ ఐ జ్యోతి అన్నారు. ఆదివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ ఆవరణలో యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించరు . ఈ సందర్భంగా ఎస్ ఐ జ్యోతి మాట్లాడుతూ ప్రతి రోజూ యోగా చేయడం పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా అందరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది యువత పాల్గొన్నారు.

## తుమ్మ చెట్లపై తెల్లటి కొంగల సందడి

ప్రకృతి ప్రేమికులను ఆకట్టుకుంటున్న దృశ్యం

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా మండలం ఓడేడు గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీలో తాజాగా తుమ్మ చెట్లపై వందలాది తెల్లటి కొంగలు వాలి సందడి చేస్తున్నాయి. పచ్చని చెట్లపై ఈ తెల్లటి పక్షులు గుంపులు గుంపులుగా కూర్చోవడంతో,ఆ చెట్లు తెల్లటి పూలు పూసినట్లుగా నయనమనోహరంగా క ఈ కొంగలు, విశ్రాంతి కోసం ఇక్కడి పొదలు, తుమ్మ చెట్లను ఆవాసంగా మార్చుకున్నాయి. ఒకేచోట ఇన్ని కొంగలు కిలకిలరావాలు చేస్తూ ఎగురుతుండటం స్థానికులను ,అటుగా వెళ్లే బాటసారులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. అద్భుతమైన దృశ్యాన్ని చూసి ప్రకృతి ప్రేమికులు మురిసిపోతున్నారు.

## రామప్ప దేవాలయాన్ని సందర్శించిన సెంట్రల్ జిఎస్టి కమిషనర్

**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** పాలంపేట గ్రామంలో గల రామప్ప దేవాలయంను ఆదివారం సెంట్రల్ జిఎస్టి ప్రిన్సిపల్ కమిషనర్ రాకేష్ గోయల్ ఐఆర్ఎస్ కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరీష్ శర్మ ఉమాశంకర్లు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్వామివారి శేష వస్త్రాలను బహుకరించారు. వారికి ఆలయ చరిత్ర శిల్పకళ ప్రాముఖ్యత గురించి టూరిజం గైడ్ గోరంటల విజయ్ కుమార్ వివరించారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేశారు. వారి వెంట జిఎస్టి అసిస్టెంట్ కమిషనర్ రమణరెడ్డి ఐఆర్ఎస్, సూపరెండెంట్ సమ్మయ్య, జిఎస్టీ అధికారులు, సిబ్బంది, రామప్ప హరిత మేనేజర్ శ్రవణ్, టూరిస్ట్ పోలీస్ లు, టూరిజం, దేవాదాయ, పురావస్తు శాఖల సిబ్బంది ఉన్నారు.

## అన్నపూర్ణ రాష్ట్రాన్ని ఆకలి రాష్ట్రంగా చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

**ప్రజాపక్షం/రామగిరి :** పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో అన్నపూర్ణగా మారిన తెలంగాణ రాష్ట్రాన్ని ఆకలి రాష్ట్రంగా మారుస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికే దక్కిందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు.ఆదివారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతులు అన్నమో రామచంద్రా ఏందీ మా బతుకులు అనే దుస్థితిలోకి తీసుకువచ్చారని ఆయన వాపోయారు.మార్పు అనే పదం వాడి రైతుల జీవితాలను పూర్తిగా శిథిలం చేసి అనేక మంది రైతుల కుటుంబాలను రోడ్డు పాలు చేశారని,కాంగ్రెస్ అంటేనే ఆత్మహత్యలు, కాంగ్రెస్ అంటేనే ఆకలి..చీకటి అనే పరిస్థితులకు తీసుకురావడం స్పష్టంగా చూస్తున్నామని ఆయన వివరించారు. నేను దొంగను నా పెరుగులదలనే మోసాలు చీటింగ్ అని రేవంత్ రెడ్డి మనకు చెప్పి మోసం చేశాడని ఆయన అన్నారు. 50లక్షల నోట్ల సంచులతో దొరికిన వ్యక్తి రేవంత్‌రెడ్డి అని ఎద్దేవా చేశారు. ఎన్నికలకు ముందు అమెరికా వెళ్లిన రేవంత్‌రెడ్డి రైతులకు 24 గంటల కరెంటు అక్కర లేదు మూడు గంటలు సరిపోతదని టెన్ హెచ్‌పీ మోటార్లు పెట్టుకుంటే పంటకు సరిపడా నీళ్లు అందుతాయని చెప్పాడని గుర్తు చేశారు. సీఎం అన్న మాటమాత్రమే సాగు చేసుకోవాలని మాట్లాడి బయటకురో మంత్రి ఏడు రకాలంటూ రైతులను అయోమయానికి గురి చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి పదే పదే దేవుని మీద ఒట్లు వేస్తుండటంతో ఈ సర్కార్‌లో ప్రకృతి కూడా సహకరించడం లేదని ఆయన అన్నారు. రైతుబంధు పథకం డబ్బులు వేసేందుకు సభలు పెట్టి వందల కోట్లు ఖర్చు చేస్తున్నారని, ఆ డబ్బులతో రైతుబంధు వేయవచ్చని ఆయన ఈ సందర్భంగా హితవు పలికారు.ఇప్పటికైనా ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కళ్లు తెరువాలని, మీ సోషల్ మీడియాలో ఉన్న వీడియోలు చేసైనా మార్పు తెచ్చుకోవాలని సూచించారు.

## యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం

పి.నీరజ, జిల్లా ప్రధాన న్యాయమూర్తి



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప వరమని, యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షురాలు . పి.నీరజ అన్నారు. ఆదివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కోర్టు ప్రాంగణంలో యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా ఒత్తిడి తగ్గి, ఏకాగ్రత పెరిగి, ఆరోగ్యవంతమైన జీవన విధానం అలవడుతుందని పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా అందరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని యోగా శిక్షకులు ఆడెపు రవీందర్ చెప్పిన యోగా ఆసనాలు, ప్రాణాయామాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా జడ్జి .బి.పుష్పలత, పోక్సో కోర్టు న్యాయమూర్తి రాధిక జైస్వాల్, సీనియర్ సివిల్ జడ్జి, సిరిసిల్ల – కమ్ ఫాక్ కార్యదర్శి, డిఎల్ఎస్ శ్రీ.పి.లక్ష్మణాచారి, జూనియర్ సివిల్ జడ్జి మేఘన, సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు .ఆవునూరి రమాకాంతరావు, న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు గ్రామంలోని ప్రగతి విద్యాలయంలో అంతర్జాతీయ యో గా దినోత్సవాన్ని ఆదివారం నాడు అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామ విద్యార్థులు,యువత పెద్ద సంఖ్యలో హాజరై, ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి పోతుపెద్ది కిషన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే యోగాను జీవితంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.యోగా సాధన ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత,క్రమశిక్షణ లభిస్తాయని,తద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలి అలవడుతుందని నిర్వాహకులు ఈ సందర్భంగా వివరించారు.కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులు, యువతీయువకులు పలు రకాల యోగా ఆసనాలను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు.నిత్య జీవితంలో ఎదురయ్యే ఒత్తిడిని జయించడానికి యోగా ఎంతగానో దోహదపడుతుందని పేర్కొంటూ,ప్రతిరోజూ యోగా సాధన చేస్తామని పాల్గొన్న వారందరూ ఈ సందర్భంగా సంకల్పించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దాసరి ప్రశాంత్ గౌడ్,యోగ అధ్యాపకులు గాండ్ల మల్లయ్య, ఎర్రబెల్లి హరీష్ రావు, గుజ్జులా రాకేష్,పాఠశాల అధ్యాపకులు దేవేందర్,షేరు స్వామి, మధు, దినేష్, క్రాంతి, గంగారం, వినీష్, పవన్, రాజేష్, శివకుమార్, సాయి కుమార్, రాజేష్, బన్నీ తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## డివైన్ యోగా సెంటర్ ఆధ్వర్యంలో ఘనంగా యోగా దినోత్సవం

యోగ గురువు వైకెఎం లక్ష్మి ని సన్మానించిన శిష్యులు

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పు రస్కరించుకుని 'డివైన్ యోగ, ఆక్యుపంక్చర్ సెంటర్' ఆధ్వర్యంలో యోగా వేడుకలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగా యి. ఆదివారం ప్రముఖ అడ్వకేట్ చిదంబరం నాథ్ కవిత నివాసం లో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.డివైన్ యోగ సెంటర్ ఫౌండర్, యోగా గురువు వైకెఎం లక్ష్మి ప్రత్యేక శిక్షణ, పర్యవేక్షణ లో ఈ వేడుకలు సాగాయి. ఈ సందర్భంగా ఆమె సాధకులతో కలిసి వివిధ రకాల ఆసనాలు, ప్రాణాయామం చేయించారు. నిత్య జీవితంలో యోగా ప్రాముఖ్యతను, మానసిక శారీరక ఆరోగ్యానికి ప్రాణాయామం ఎలా దోహదపడుతుందో ఆమె ఈ సందర్భంగా వివరించారు. ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆయనకు ఘన నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా నిర్వహించిన సంస్మరణ సభలో హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ చైర్మన్ కవ్వ లక్ష్మి రెడ్డి మాట్లాడుతూ జయశంకర్ సార్ జీవితం తెలంగాణ ఉద్యమ చరిత్రతో ముడిపడి ఉందన్నారు. నాటి ముల్కీ ఉద్యమం నుండి మలిదశ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం వరకు ఆయన చేసిన పోరాటాలు, చూపిన దిశానిర్దేశం ఎనలేనివని కొనియాడారు. కేవలం యోగాసనాలే కాకుండా, పాల్గొన్న వారందరిలో సరికొత్త ఉత్సాహాన్ని నింపేలా ప్రత్యేక ఆటలను (సరదా పోటీలను) కూడా నిర్వహించారు. యోగా, ప్రాణాయామం, ఆటల కలయికతో ఈ వేడుకలు ఎంతో ఆహ్లాదకరంగా,స్ఫూర్తిదాయకంగా సాగా యి.కార్యక్రమం ముగింపులో నిర్వాహకులు అందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు లక్ష్మి ని పలువురు యోగా సాధకులు, స్థానికులు ఉత్సాహంగా పాల్గొని శాలువాతో సన్మానించి విజయవంతం చేశారు.

## ఇన్‌స్పైర్ జూనియర్ కాలేజ్ విద్యార్థిని తీగల సాయి శ్రేష్ఠతకు గోల్డ్ మెడల్

**ప్రజాపక్షం/హసన్ పర్తి :** ఖానా శాంతి వనం ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్ మెరిట్ విద్యార్థుల సన్మాన కార్యక్రమంలో ఇన్‌స్పైర్ జూనియర్ కాలేజ్ విద్యార్థిని తీగల సాయి శ్రేష్ఠిత 1000 మార్కులకు గాను 997 మరకలతో విశేష ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్స్ ప్రశంసా పత్రాలు (సర్టిఫికెట్లు) అందుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రభాకర్ రెడ్డి మెరిట్ విద్యార్థులను అభినందించి, వారి భవిష్యత్తు విద్యా ప్రస్థానంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల కృషి, పట్టుదల అంకితభావానికి గుర్తింపుగా ఈ పురస్కారాలు అందించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇన్‌స్పైర్ జూనియర్ కాలేజ్ చైర్మన్ తీగల భరత్ గౌడ్ , ప్రిన్సిపాల్ సుంకరి శ్రీరామ్ రెడ్డి,డైరెక్టర్లు తీగల రాజ్ కుమార్, కోటిచింతల మమత కుమారి లాడే శివ గోల్డ్ మెడల్స్, సర్టిఫికెట్లు అందుకున్న విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.విద్యార్థుల కృషికి లభించిన ఈ గౌరవం కళాశాలకు గర్వకారణమని పేర్కొంటూ, భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో ఉన్నత విజయాలు సాధించి కళాశాలకు మరింత పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యావేత్తలు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## జయశంకర్ సార్‌కు ఘన నివాళులు

**ప్రజాపక్షం / నల్లబెల్లి :** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొపెసర్ ఆచార్య జయశంకర్ సార్‌కు బిఆర్ఎస్ పార్టీ ఘనంగా నివాళులు అర్పించి చిత్రపటానికి పూలమాల వేశారు . ఆదివారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని గ్రామ పంచాయితి కార్యాలయ అవరణలో జయశంకర్ వర్ధంతిని పూరస్కరించుకోని బిఆర్ఎస్ పార్టీ నల్లబెల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు క్యాతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచు కొత్తపెల్లి కోటిలింగాచారి తెలంగాణ సాధన కోసం ఆచార్య జయశంకర్ సార్ చేసిన సేవలను గుర్తు చే శారు . ప్రత్యేక రాష్ట్ర సాధనలో జయశంకర్ కీలక పాత్ర పోషించారని ఆయన సేవలు ఎప్పటికి మరువలేమని ,సిద్ధంతపరమైన మార్గదర్శకత్వం చేశారని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో పాండవుల రాంబాబు ,తాడబోయిన ,మాటురి హరీష్ ,ఎండి సద్ధాం ,ఎడ్ల రాజేంధర్ ,జక్కుల రాజనర్సు ,పిట్టల ప్రవీణ్ ,సామల సాంబయ్య ,ఎండి నన్నేసాహేబ్ ,తంగేళ్ల వేణు పాల్గొన్నారు .

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/నిర్మల్/సోన్ :** నిర్మల్ పట్టణంతో పాటు సోన్ మండల కేంద్రంలో ఆదివారం ఉదయం అలంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. ఈ వేడుకల్లో పలువురు ప్రముఖులు, పాలనాధికారులు, యోగా శిక్షకులు పాల్గొని యోగా యొక్క గొప్పతనాన్ని వివరించారు. అంబేద్కర్ భవనంలో యోగాసనాల ప్రదర్శన నిర్మల్ పట్టణంలోని అంబేద్కర్ భవనంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడకలను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా యోగా శిక్షకులు వచ్చిన వారందరితో వివిధ రకాల ఆసనాలు వేయించారు. ప్రతీ ఆసనం, వల్ల కలిగే మేలును వివరిస్తూ, నేడు ప్రపంచమంతా యోగాను పాటిస్తోందని, ప్రజలంతా తమ నిత్య జీవితంలో యోగాను ఒక భాగంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. యోగా సాధన వల్ల ఎన్నో రకాల మొండి రోగాలు సైతం నయమవుతాయని పేర్కొన్నారు. ప్రతీరోజు కొద్ది సమయం యోగాకు కేటాయించడం వల్ల శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందని, ఆరోగ్య సమస్యలు దరిదేరవని తెలిపారు. ఈ వేడుకలలో జిల్లా విద్యా శాఖ అధికారి భోజన్న జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీకాంత్‌రెడ్డి, నోడల్ అధికారి సత్యనారాయణరావు, ఇతర ప్రభుత్వ ఉద్యోగులు, శిక్షకులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## సోన్ బిజేపి ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం



సోన్ మండల కేంద్రంలో బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు మార గంగారెడ్డి ఆధ్వర్యంలో యోగా సాధన ఏశారు. ఈ కార్యక్రమంలో మార గంగారెడ్డితోపాటు న్యూ వెల్మల్ గ్రామ పెద్ద రాచకొండ సాగర్, ఉప సర్పంచ్‌లు దేవన్న, అల్లకొండ రాజేశ్వర్, పార్టీ నాయకులు ముక్తాపల్లి నరేష్, సుంచు సచిన్, బోనగిరి నర్సయ్య, ఉదయ్, మల్లేష్, సొన్నపేట గంగారెడ్డి, వెంట నర్సయ్య , సాయారెడ్డి, గణేష్, రమేష్, మరికొందరు పాల్గొన్నారు.

## ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ప్రతీ ఒక్కరి విధి వైద్యులు దేవేందర్ రెడ్డి

నిర్మల్ పట్టణంలో శ్రీ మహాలక్ష్మీమ నడకదారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహంచిన యోగా కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ దేవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతీ ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవడాన్ని ఒక విధిగా బావించాలని ఈ రోజుల్లో ఆర్యోం పైనే ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. యువత చెడు అలవాట్ల వైపు మళ్ళుతుండటం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత కాలంలో వైద్యం భారీ ఖర్చుతో కూడుకున్నందున, ఉదయాన్నే లేచి నడక యోగా చేయడం ద్వారా రోగాల భారిన పడకుండా ఉండవచ్చన్నారు. నడకకు, యోగాకు వయసుతో సంబంధం లేదని, మనిషి ఆలోచనా విధానాన్ని మార్చుకోవాలని తెలిపారు. అయితే, యోగా ఆసనాలు రానివారు అనవసరంగా ప్రయత్నించి ఆరోగ్యాన్ని పాడు చేసుకోవద్దని హితవు పలికారు. ఈ సందర్భంగా నడకదారుల సంఘం సభ్యులు వైద్యులు దేవేందర్ రెడ్డిని అలాగే అందరికీ చొక్కాలు, బహుకరించిన వీరును మరి కొందరినీ ఘనంగా గౌరవిఅంచారు. నా గురువను కలుసుకోవడం నా అదృష్టం ఈ సందర్భంగా డాక్టర్ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ సంఘం ద్వారా తన చిన్ననాటి మొదటి గురువు శంకర్‌ను కలుసుకోవడం చాలా అదృష్టంగా సంతోషంగా భావిస్తున్నాని అన్నారు. ఆసార్ చదువు చెఓప్పడం వల్లే తాను ఆదివారం రోజు ఇంతటి ఉన్నత స్థితిలో ఉన్నాని, చదువు చెప్పి గురువులను ఎన్నటికీ మరచిపోకూడదని పేర్కొన్నారు. చిన్ననాటి విషయాలను గుర్తు చేసుకుంటూ ఆనందాన్ని పంచుకున్న వైద్యులు తన గురువు శంకర్‌కు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా మహాలక్ష్మి నడకదారుల సంఘ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.



**బోథ్ :** 12వ అంర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా స్థానిక వాగ్దేవి డిఫెన్స్ అకాడమీలో యోగా దినోత్సవ సందర్భంగా యోగా శిక్షకులు పోశెట్టి ఆధ్వర్యంలో యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, యోగా వల్ల మానసిక సంతోషం, ప్రశాంతత, ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. యోగా దేశ సంస్కృతి సాంప్రదాయాన్ని తెలుపుతుందని అన్నారు.అదే విధంగా ప్రభుత్వ , ప్రైవుటు పాఠశాలల్లో యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు, ఆర్టీవీ ప్రసాద్, శివయ్య, సతీష్, శ్రీకాంత్, సచిన్, రమేష్, పాల్గొన్నారు.

**ఖానాపూర్ :** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని మున్సిపల్ పార్క్‌లో వాసవీ యోగా, వాకర్స్ గ్రూప్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యోగాసనాలు వేశారు. వక్తలు మాట్లాడుతూ, ప్రతీ ఒక్కరు యోగాను అలవర్చుకోవాలని తర్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అన్నారు. అనంతరం వాసవీ వాకర్స్ గ్రూప్ , ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుద్ధ సిబ్బందికి రెయిన్ కోట్లను పంపిణీ చేశారు.

**ఖానాపూర్ :** ప్రపంచ 12వ యోగా దినోత్సవం పురస్కరించుకొని ఈ రోజు ఎస్పీ క్యాంప్ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన యోగా దినోత్సవ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పాల్గొని సిబ్బందితో కలిసి యోగా నిర్వహించారు. మొదటగా యోగా శిక్షకుడు హెడ్ కానిస్టేబుల్ బాలాజీ యోగాను సిబ్బందికి తెలియజేస్తూ సూర్య నమస్కారాలు, ప్రాణాయము ఆసనములు సిబ్బంది ద్వారా చేయించడం జరిగింది. యోగా దినోత్సవంలో భాగంగా జిల్లా ఎస్పీతో సహా సిబ్బంది అందరూ వివిధ రకాల సూర్య నమస్కారాలు ఆసనములు, వివిద రకాల ప్రాణాయములు స్వయంగా చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిబ్బందిని ఉద్దేశిస్తూ జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మదటగా సిబ్బందికి పదకొండవ అంతర్జాతీయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆదనిక సమాజపు పోకడలకు లొంగిపోయి అనారోగ్యంతో కునారిల్లుతున్న మనిషికీ యోగా ప్రకృతి సిద్దమైన శక్తిని అందిస్తుందని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఈరోజు యోగా దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు. అతి చిన్న వయసులోనే రోగాలకు గురవుతూ ప్రమాద పరిస్థితులు నెలకొంటున్న నేటి పరిస్థితుల్లో యోగా, సూర్య నమస్కారాలు, నడక వంటివి మన దినచర్యలో భాగంగా చేసుకోవాలని సూచించారు. యోగ అనేది వయసుకు సంబంధం లేకుండా అందరూ చేసే ఒక సాధనమని పేర్కొంటూ, యోగా వల్ల ఆసనాల వల్ల అనారోగ్య బారిన పడకుండా, శారీరక దృడత్వాన్ని కాపాడుకోవవచ్చని పేర్కొన్నారు. ముఖ్యంగా పోలీసులు రేయింబవళ్ళు 24 గంటలు విధులను నిర్వర్తిస్తుంటారని వారికి యోగా ఎంతగానో తోడ్పా అందజేస్తుందని, ఆరోగ్యాన్ని కాపాడుతూ విధులను నిర్వర్తించాలని సూచించారు, యోగా ప్రాణాయమము, ఆసనాలు వలన మానసిక, శారీరక విశ్రాంతి, ఉపశమనం లభించి ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. జిల్లాఎస్పీ జానకీ షర్మిలతో పాటు ఆర్.ఐ.లు రాంనిరంజన్‌రావు, శేఖర్, రామకృష్ణ, ఆర్.ఎస్.ఐ. మిగతా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



**బాల్కొండ :** మండలంలోని అన్ని గ్రామాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఘనంగా జరుపుకున్నారు. యోగాపై శిక్షణ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించగా ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్ ప్రత్యేక అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని యోగాసనాలు ప్రాణాయామం ధ్యానం చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ బట్టు రాజేశ్వర్ మాట్లాడుతూ ఆరోగ్య సంరణక్షలో యోగా ప్రాముఖ్యతను వివరించారు. ప్రతిరోజూ యోగా సాధన చేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హైమావతి, రాజకుమార్, శ్రీనివాస్, శంకర్, స్వర్ణలత, సంగీత పాల్గొన్నారు.



**కమ్మర్‌పల్లి:** మండల కేద్రంలో ఆదివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విద్యాసాయి హైస్కూల్ ఆవరణలో యోగా డే న్విహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఏనుగు గంగారెడ్డి మాట్లాడుతూ జూన్ 21 న యోగా డే సందర్భంగా యోగా నిర్వహించామన్నారు. యోగా చేయటంతో శారీరక మానసిక వ్యాధులు దూరమవుతాయని, చిన్న వయస్సు నుండే యోగా చేయటం నేర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో గంగారెడ్డి, శ్రీనివాస్, నవీన్, పవన్‌కుమార్ పాల్గొన్నారు.

**నిజామాబాద్ :** ఆరోగ్యసంరణక్షలో యోగా చాల కీలకమని ప్రముఖులు కవి దారం గంగాధర్, రాంకిషన్‌రావు, నగేష్ గురుస్వామిలు అన్నారు. ఇంతమంది మానసిక దివ్యాంగ విద్యార్థుల ఉన్నతికి యోగ దోహదపడుతుందని గుర్తించి శిక్షణనివ్వటం అభినందించగ్గ విషయమన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని స్నేహ సొసైటీ ఫర్ రూరల రీకన్‌స్ట్రక్షన్ మానసిక దివ్యాంగుల పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో నగేష్, సిద్ధయ్య, సాయినాథ్, స్వామి, పోతన్న, వీరేశం, సుధాకర్‌రెడ్డి, జ్యోతి పాల్గొన్నారు.

**ఎడపల్లి:** అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం ఆయా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, గురుకులాల్లో, పతంజలి యోగా కేంద్రం ఆధ్వర్యంలో యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా యొక్క ప్రయోజనాలు, అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ మేరకు పలువురు యోగా శిక్షకులు మాట్లాడుతూ.. యోగాసనాలు అద్భుతమైన శక్తులను వెలికితీసేందుకు దోహదం చేస్తాయన్నారు. పతంజలి మహర్షి యోగాను ఎనిమిది భాగాలుగా విభజించారని వీటిలో మొదటిది ధ్యాన సాధనలో బాహ్యంగా సహాయపడితే, చివరి మూడు అంతర్గత శక్తులను వెలికి తీయడానికి ఉపయోగపడతాయన్నారు. అహింస, సత్యం, బ్రహ్మచర్యం దొంగతనానికి పాల్పడకపోవడం, కోరికలను అదుపులో ఉంచుకోవడం వంటి ఐదు అంశాలను పాటించినప్పుడే యోగ సాధకుడు ముందుకు అడుగు వేయాలన్నారు. యోగా సాధన దేహంతోనే చేయాల్సి ఉంటుంది. కాబట్టి శరీరం రోగ్యస్త్రం కాకుండా ఆరోగ్యంగా దృఢంగా ఉండాలన్నారు. ప్రతి వ్యక్తి మానసికంగా, శారీరకంగా మంచి ఫలితాలను పొందాలంటే పరిశుభ్రత, సంతృప్తి, సంయమనం, ధర్మశాస్త్రాల అధ్యయనం ప్రతి చర్యను భగవత్ అర్పితం చేయడం వంటి ఐదు నియమాలను పాటించాలని సూచించారు.జీవితాన్ని సాధించుకోవచ్చన్నారు. విద్యార్థులు వేసిన యోగాసనాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మాజీ ప్రజాప్రతినిదులు, పిహెచ్‌సి సిబ్బంది, విద్యార్థులు, పతంజలి యోగా సభ్యులు పాల్గొన్నారు.

